17వ

# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,18 జనవరి 2024




## గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల వాల్ పోస్టర్లు విడుదల

### ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి ఆహ్వాన పత్రిక అందించిన కమిటీ సభ్యులు



**దెందులూరు, పెదవేగి,మేజర్‌న్యూస్ :**రాష్ట్రంలోనే కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా. పేరుపొందిన గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకుని ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. తప్పనిసరిగా ఉత్సవాలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తూనే ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని శ్రీ గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ దెందులూరు శాసనసభ్యులు కొటారు అబ్బయ్య చౌదరిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆలయ కమిటీ సభ్యులు మణికంఠ కన్స్ట్రక్షన్స్ అధినేత గంటా కోటేశ్వరరావు. పెద్ది శెట్టి నాని. గంట సుబ్బారావు. పెద్ది శెట్టి బసవయ్య. సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడు తోట అచ్చయ్య లతో పాటు పలువురు ఆలయ కమిటీ సభ్యుల తో కలిసి దెందులూరు శాసనసభ్యులు కోటారు అబ్బయ్య చౌదరి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను పూర్తిస్థాయిలో విజయవంత చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామన్నారు. కోరిన కోరికలు తీర్చేఅచ్చమ్మ పేరంటాలమ్మ అమ్మవారు తన నియోజకవర్గంలో ఉండడం తాను పూర్వజన్మలో చేసుకున్న సుకృతంగా ,అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నూకాలమ్మ గుడికి కలిశాల బిందెలు బహుకరణ

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు స్థానిక కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ తల్లిన దర్శించుకున్న విజయవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు రుత్తల లలితకుమారి దుర్గా శ్రీనివాస్ దంపతులను దేవాలయం అర్చకులువేదమంత్రాలతోఆశీర్వదించారు.వారికి తీర్థ ప్రసాదాలను అందించారు. డివిజన్ పెద్దలు కోలా భాస్కర్ రావు, వెల్లంకి రాజు గొంతిన రామకృష్ణ దంపతులను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.లలితకుమారి అమ్మవారికి 58 కలిశాల బిందెలు బహుకరించినందుకు డివిజన్ పెద్దలు ఆమెను అభినందించారు.ఈ కార్యక్రమంలో నక్క నాగేశ్వరరావు, మురళి,సోమినాయుడు,దేశెట్టిసత్యనారాయణ,కర్రీలక్ష్మి, మాధురి, వసంతాలవిజయ,గొంతినర్ఘూన్సీ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి దేశం' చిక్కుముడి వీడేది ఎన్నడు?



బొమ్మాజీ అనిల్



సొంగ రోషన్ కుమార్



కె.ఎం.అంబేద్కర్

## జాప్యం జరిగే కొద్దీ తెరపైకి రోజుకొక కొత్త పేరు !

**ఏలూరు, సూర్య బ్యూరో** : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలోని చింతలపూడి ఎస్ సి రిజర్వుడు నియోజకవర్గం నుండి తెలుగుదేశం ` జనసేన ఉమ్మడి పార్టీ అభ్యర్థి ఎవరో అనే విషయంలో ఇప్పటికీ ఉత్కంఠత తొలగలేదు. అసలు చింతలపూడి కి తెలుగుదేశం పార్టీ తరపున ఇంతవరకు ఇన్చార్జ్ లేరు. దాదాపుగా గత ఏడాదికాలంగా ఈ అతి పెద్ద ఎస్ సి రిజర్వుడ్ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి స్థానిక ఆశావాహులు, సీనియర్ నాయకుల సంఖ్య చాంతాడంతగా పెరిగింది. అభ్యర్థి ఎవరో ప్రకటించకపోవడంతో, జాప్యం జరిగే కొద్దీ రోజుకొక కొత్త పేరు తెరపైకి వస్తోంది. అయితే తెలుగుదేశం `జనసేన పొత్తు ఖరారైన నేపథ్యంలో , త్వరలోనే ఉమ్మడి పార్టీల తొలి జాబితా విడుదల చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత మూడు రోజుల క్రితం ప్రకటించాక ఆ పార్టీ నేతల్లో ఉత్కంఠత మరీ ఎక్కువైంది. తెలుగుదేశం పార్టీలో బొమ్మాజీ అనిల్, సొంగ రోషన్ కుమార్ పేర్లు తెరపైకి వచ్చాయి. అప్పుడప్పుడు మాజీ మంత్రి, చింతలపూడి నుండి గతంలో విజయం సాధించిన పీతల సుజాత పేరు కూడా వినిపిస్తోంది. కాగా అధికార వైఎస్ఆర్సిపి సిట్టింగ్ ఎమ్మెల్యే వి ఆర్ ఎలిజాను కాదని నియోజకవర్గ పరిధిలోని కామవరపుకోట మండలానికి చెందిన రవాణా అధికారి కంభం విజయరాజు కు సీటు ఇవ్వడంతో, ఆయనకు ధీటుగా మరో అధికారిని తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా రంగంలోకి దింపితే ఎలా ఉంటుంది?అని తెలుగుదేశం జనసేన పార్టీలో ఆలోచన చేస్తున్నట్టు సమాచారం.దీనితో విద్యుత్ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కె.ఎం. అంబేద్కర్ పేరు కూడా తాజాగా తెరపైకి వచ్చింది. ఆయన చింతలపూడి నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు గా మారిన తరువాత తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో 2009లో మాజీ మంత్రి, దివంగత నేత,అప్పట్లో ప్రజారాజ్యం పార్టీ ముఖ్య నేత అయిన కోటగిరి విద్యాధరరావు ఆశీస్సులతో చింతలపూడి ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసి 35 వేలకు పైగా ఓట్లు సాధించారు. విద్యుత్ శాఖ అధికారిగా కామవరపుకోటలో, జంగారెడ్డిగూడెంలో పనిచేశారు. అంబేద్కర్ చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని రైతులకు, ప్రజలకు చిరపరిచితులు కావడం గమనార్హం. అయితే చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఎవరు ఎక్కువగా డబ్బు ఖర్చు చేస్తారో వారికే సీటు ఇస్తారనే ప్రచారం గత కొన్ని నెలలుగా జరుగుతోంది. చింతలపూడి కి చెందిన తలారి నాగలింగ స్వామి అనే జర్నలిస్టు కూడా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేయడానికి పావులు కదుపుతున్నారని సమాచారం ఆయనఒక ఎన్నారై ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈవిధంగా తెలుగుదేశంనాయకులు, మరోవైపున జనసేన నేతలు ఎవరిప్రయత్నాల్లోవాళ్లు ఉన్నారు.

రోజుకొక కొత్త పేరు తెరపైకి వస్తుండడం, నియోజకవర్గ ఇన్చార్జిని కానీ, అభ్యర్థిని కాని ఇప్పటికీ ప్రకటిం చకపోవడం, వైసీపీ అభ్యర్థి విజయరాజు ముందుగానే నియోజకవర్గంలో ప్రజల్లోకి, ముఖ్య నాయకుల వద్దకు వెళ్ళి పరిచయాలు చేసుకుంటున్న పరిస్థితులలో తెలుగుదేశంపార్టీలో సందిగ్ధ వాతావరణం నెలకొంది. అయితే కొందరు నాయకులు త్వరలోనే చంద్రబాబు అభ్యర్థిని ప్రకటిస్తారని తెలిపారు. ఈ పరిస్థితులలో సస్పెన్స్‌కు తెరదించే బాధ్యత తెలుగుదేశం పార్టీ అధినాయకత్వంపై ఉంది.


## ఆళ్ల నాని,మంత్రి కారుమూరితో వైసిపి అభ్యర్థి విజయరాజు భేటీ



**ఏలూరు, మేజర్ న్యూస్:** మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ని ఆయన క్యాంపు కార్యాలయంలో చింతలపూడి వైసీపీ అభ్యర్థి కంభం విజయరాజు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర పౌరసంఫరాల మంత్రి కారుమూరి నాగేశ్వరరావుని, మర్యాద పూర్వకంగా కలిసి వారి సంపూర్ణ సహకారాన్ని విజయ రాజు కోరారు. కొద్దిసేపు ఎన్నికల విషయాలు, చింతలపూడి నియోజకవర్గ ప్రచారానికి సంబంధించిన విషయాలు చర్చించారు.

## వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ఇంటి బాట తప్పదు

### ధ్వజమెత్తిన జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు




**ఏలూరు, మేజర్ న్యూస్:** ప్రజా వ్యతిరేక విధానాలతో నియంతలా పరిపాలిస్తున్న సీఎం జగన్ కు వచ్చే ఎన్నికల్లో పరాభవం తప్పదని, ఇంటి బాట పట్టక తప్పదని జనసేన జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు అన్నారు.. పలుచోట్ల ప్రజలతో ఆయన ముఖాముఖి లో మాట్లాడారు. ప్రజల నుంచి అభిప్రాయం సేకరించారు.వైసిపి పరిపాలన తీరుపై వివరాలు కోరారు.అనంతరం రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ పరిపాలనపై ప్రజలు విసుగు చెందారని, అన్ని వ్యవస్థలు కూడా నిర్వీర్యం అయ్యాయని చెప్పారు.. అన్ని వర్గాల ప్రజలు జగన్ పరిపాలనపై అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు..

ఆంధ్ర రాష్ట్రం తిరోగమనంలో ఉందన్నారు.. ప్రజలకు సరైన పరిపాలన అందించాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి విజయం సాధించాలన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని, ప్రజలపై ప్రభుత్వం అనేక భారాలు మోపుతోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించారని అన్నారు.. గత టిడిపి పరిపాలనలో 80శాతం టిడ్కో ఇళ్లు పూర్తి అయ్యాయని, ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర సంవత్సరాలలో 20 శాతం ఇళ్ళను కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.. జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం చెప్పేదానికి చేసేదానికి పొంతన లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, మీడియా ఇన్చార్జి జనసేన రవి, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు,బొత్స మధు, ధర్మేంద్ర నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు,బోండా రాము నాయుడు,నూకల సాయి ప్రసాద్,వేముల బాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఇండోర్ స్టేడియం నుంచి బైక్ ర్యాలీ

### అంబేద్కర్ విగ్రహావిష్కరణ పురస్కరించుకొని ఏఎస్ఆర్ స్టేడియంలో మానవహారం



**ఏలూరు,మేజర్‌న్యూస్:**సామాజిక సమతా సంకల్ప మహోత్సవాల్లో భాగంగా గురువారంబైక్‌ర్యాలీ, మానహారం కార్యక్రమాలు నిర్వహి ంచ నున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత అధికారులతో బైక్ ర్యాలీ, మానవహారం కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ఈనెల 19వ తేదీన విజయవాడలో భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ముందస్తుగా సామాజిక సంకల్పం పేరుతో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఈ బైక్ ర్యాలీ ఏలూరు ఇండోర్ స్టేడియం నుంచి ఈనెల 18వ తేదీ గురువారం ఉదయం 9.00 గంటలకు మొదలై ఫైర్ స్టేషన్ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా అల్లూరి సీతారామరాజుస్టేడియంవరకు కొనసాగుతుందన్నారు. అనంతరం మానవహారం నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జయప్రదం చేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారునగరంలోగురువారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ందున ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏలూరు డిఎస్పీ ఈ శ్రీనివాసులు, ఏలూరు ఆర్డివో ఎన్ఎస్ కె. ఖాజావలి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు, హౌసింగ్ పిడి కె.రవికుమార్, మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గంగాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న నాయుడు

**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :**మండలంలోని ఎల్బిచర్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలలో బుధవారం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడుపాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దేశభక్తి, జాతీయతకు దర్పణం పట్టేలా రిపబ్లిక్ వేడుకలు

### గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం



**ఏలూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంచేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతోపాటు సంబంధితశాఖలు మరింత సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సన్నాహక సమావేశం నిర్వహించారు. వేడుకల నిర్వహణపై సంబంధిత అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఈనెల 26వ తేది ఉదయం 9.00 గంటల నుంచి నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏలోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. గణ తంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏలూరు ఆర్డీవో కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారన్నారు. జిల్లాకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలన్నారు.జాతీయసమైఖ్యత,సమగ్రతలు ఉట్టి పడేలా సాంస్కృతిక ప్రదర్శనలు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఇఓను కలెక్టర్ ఆదేశించారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించే క్రమంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వేదికను రంగు రంగుల పూలతో అందంగా ముస్తాబు చేయాలని జిల్లా ఉద్యానశాఖ అధికారిని ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజా ప్రతినిధులు, అధికారులతోపాటు ప్రజల కోసం వేడుకలను తిలకించేందుకు వీలుగా ఉండేలా షామియానాలు, కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ఏర్పాటు చేసే స్టాల్స్ ఏర్పాట్లను డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పిడి, పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు స్పష్టంగా తెలియబరిచేలా ప్రగతి శకటాలను ప్రదర్శించాలన్నారు. ఈ ప్రగతి శకటాలను నగరంలో ప్రదర్శించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈఏర్పాట్లనుజెడ్పిసిఇఓ,డ్వామాపిడి పర్యవేక్షించాల న్నారు. ఆహ్వాన పత్రాల ముద్రణ పంపిణీ కార్యక్రమాన్ని ముందస్తు గానే జిల్లా రెవిన్యూ అధికారి తగిన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచే వారికి ప్రశంసా పత్రాలు బహుకరించే క్రమంలో జిల్లా అధికారులు ఈనెల 23వ తేదీలోగా ఆయా సిబ్బంది పేర్లను సిఫార్సు చేయాలన్నారు. ఇందుకోసం డిఆర్ఓ ఆధ్వర్యంలో కమిటీ ఆపేర్లను పరిశీలించి ఈనెల 24వ తేదీ ఉదయం కల్లా తమకు సమర్పించాలని ఆదేశించారు. పోలీసు కవాతు నిర్వహణకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత పోలీసు అధికారులకు కలెక్టర్ సూచించారు. గణతంత్ర దినోత్సవ నిర్వహణకు మైదానాన్ని సిద్ధం చేయాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆర్ అండ్ బి,నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. బ్యారికేడింగ్ ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పూర్తిచేయాలన్నారు.

సమావేశంలో ఏలూరు డిఎస్పీ ఈ శ్రీనివాసులు, ఏలూరు ఆర్డిఏ ఎన్ఎస్ కె. ఖాజావలి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, హౌసింగ్ పిడి కె. రవికుమార్, ఇరిగేషన్ ఎస్ ఇ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్సీ జాన్ మోషే, డ్వామా పిడి ఎ. రాము, మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, డిఇఓ శ్యామ్ సుందర్, ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్, ఎపిఎంఐపి పిడి రవికుమార్, ఏలూరు తహశీల్దారు బి. సోమశేఖర్, కలెక్టరేట్ ఏవో రమాదేవి, సోషనల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డిసిహెచ్ డా. పాల్ సతీష్, డిఎంహెచ్ఓ డా.ఎస్.శర్మిష్ట, మెప్మాడిపి ఇమ్మానియేల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవి, ఐసిడిసి పిడి పద్మావతి,తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్లనానితో మంత్రి కారుమూరి భేటీ



**ఏలూరు, మేజర్‌న్యూస్:** మాజీ డిప్యూటీ సీఎం, వైసిపి జిల్లా అధ్యక్షులు ఆళ్లనానిని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మంత్రి కుమారుడు కారుమూరి సునీల్ కుమార్ కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరు ఎంపీ సీటు కేటాయించిన అయపద్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఈడ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసులు,ఏఎంసీ చైర్మన్ నెర్సు చిరంజీవులు, పార్టీబీసీ విభాగం జిల్లా అధ్యక్షులు గంటా ప్రసాద్ రావు, కో -ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, పార్టీ నాయకులు మంచం మైబాబు, కిలాడి దుర్గారావు, కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు.

## గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



**భీమవరం, మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లాలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా అధికారులను జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని జిల్లా రెవిన్యూ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గత ఏడాది మాదిరిగా స్థానిక జిల్లా కలెక్టరేటు అనుకుని ఉన్న పోలీసు ప్రేరేడు గ్రౌండు నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భీమవరం ఆర్డీవో గణతంత్రం దినోత్సవ వేడుకలు కార్యక్రమ నిర్వహణకు ఓవరాల్ ఇన్చార్జిగా ఉంటారన్నారు. స్టేజీ అరేంజ్మెంట్స్, సీటింగు అరేంజ్మెంట్స్, తదితర వేర్పాట్లును ఆర్డీవో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గ్రౌండు ప్రిపరేషన్, పిచ్చి మొక్కలు తొలగింపు, గ్రౌండు చదును, శానిటేషన్ పనులను మున్సిపల్ శాఖ ద్వారా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ వాహనం, వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు ఉండేలా చూసుకోవాలని డిఎంహెచ్వో కు ఆయన సూచించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా చూసి, సేఫ్ సైడ్‌గా జనరేటరు కూడా ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారికి ఆయన సూచించారు. త్రాగునీటి ఏర్పాట్లను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాల సమాచారాన్ని క్రోడీకరిస్తూ సందేశాత్మకంగా, వినూత్నంగా10శకటాలను రూపొందించాల న్నారు. జిల్లా అధికారులు అందరు సమిష్టిగా పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయ వంతానికి తమ వంతు కృషి చెయ్యాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో భీమవరం ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా కలెక్టరు కార్యాలయం పరిపాలన అధికారి వైకెపి అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చిట్టవరంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ :**సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం మండలంలోని చిట్టవరం గ్రామంలో స్థానిక అంజనాపుత్ర చిరంజీవి పవన్ కళ్యాణ్ యువసేన ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నరసాపురం పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో ముగ్గులకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వనితా క్లబ్ సెక్రటరీ బండి స్వర్ణలత, రంగనీడి భరణి, తోట అరుణ, గంట వెంకటరమణ లు వ్యవహరించారు.కర్రా నరేష్, చల్లా భాస్కర్, గ్రంధి శ్రీను, నక్కా శ్రీను, పాలంకి గోపాలం, జద్దు సత్తిబాబు లు బహుమతులు అందించారు.కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు, చెన్నంశెట్టి నాగు, కర్రా శ్రీను, చల్లా హేమ, పైడికొండల కృష్ణ, కొప్పిరెడ్డి హరి, మద్దుల శ్రీను, కర్రా సూరిబాబు, కేసరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన "టీ" గ్లాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నరసాపురం పార్లమెంటు సభ్యులు రఘురామ కృష్ణంరాజు తాడేపల్లిగూడెం పర్యటించి నప్పుడు చెబుతా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు తెలుగుదేశం నాయకులను పలకరించారు. అదనంతరం ర్యాలీగా బయలుదేరి జనసేన కార్యాలయానికి వచ్చి జన సైనికులతో మాట్లాడి కలిసి తిరిగి వెళ్లేటప్పుడు జనంలోకి జనసేన "టీ" గ్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంట్ సభ్యులు రఘురామ కృష్ణంరాజు మరియు తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ . జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

### ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:**దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం చేశారని, అటువంటి మహనీయుని విగ్రహావిష్కరణకు ప్రజానీకమంతా తరలి రావాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు పిలుపునిచ్చారు. బుధవారంక్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విగ్రహావిష్కరణ సభ సన్నాహక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు అని అంతకంటే రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని ప్రసాద రాజు అన్నారు.దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని కొనియా డారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌గ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని,అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రతి ఒక్కరి విధులు, కర్తవ్యాలు పొందుపరచడం జరిగిందని అన్నారు. విజయవాడ నడిబొడ్డులో125 అడుగుల విగ్రహం, స్మృతి వనాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో 600 కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని ఈనెల 19వ తేదీన సీఎం జగన్మోహన్ రెడ్డిచే విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరుగుతు ందని ప్రతిఒక్కరూ ఆకార్యక్రమానికి తరలి రావాలని ప్రసాద రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.నరసాపురం పట్టణం చీఫ్ విప్ వారి క్యాంపు కార్యాలయంలో..ఈ నెల 19న విజయవాడలో ప్రారంభోత్సవం కానున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ సన్నాహక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

**బాధితులను పరామర్శించిన రామ్మోహన్ నాయుడు**

**నరసాపురం,మేజర్ న్యూస్:** మొగల్తూరు మండలం కేపీ పాలెం గ్రామానికి చెందిన చేగొండి సూర్య గణేష్, మరో వ్యక్తిని ఇతర ప్రాంతానికి చెందిన సుమారు 20 మంది దాడి చేసి గాయపరిచారు. పేరుపాలెం బీచ్ లోసోమవారం రాత్రిఈ ఘటన జరిగింది.దాడి చేసిన వ్యక్తులు ఒక కారును అక్కడే వదిలి స్థానికులు రావడంతో పారిపోయినట్లు గణేష్ తెలిపారు. తలపై తీవ్రంగా గాయం అవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. మొగల్తూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చికిత్స పొందుతున్న వ్యక్తులను కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆయనకోరారు. రామ్మోహన్ నాయుడు వెంట పలువురు ఫౌండేషన్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# అమ్మో మురికి నీరు...!

### మొద్దు నిద్రలో అధికారులు, పాలకులు





**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:**మండలంలోని కొమ్మర గ్రామంలోని ఎంపీయుపి పాఠశాల ఎదురుగా ద్వారకాతిరుమలకు వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు పక్కన డ్రైనేజీ లేక గ్రామంలో వాడుకున్నటువంటి వ్యర్థమైన మురుకి నీరు ప్రవాహంగా ప్రవేశిస్తున్న గ్రామంలోని పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది గాని పట్టించుకోక పోవడంతో మురికి నీరు వ్యర్థమైన వాసనతో ప్రవహిస్తుంది.ఈ వాసనకు ఆ దారి వైపు వెళుతున్నటువంటి ప్రజలువాహనదారులు ముక్కు మూసుకొని వెళ్ళివలసిదే అలాగే పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు, వాటి ద్వారా సంక్రమించే దోమలు వలన పిల్లలు అనారోగ్యానికి గురవుతారేమో అనిపిల్లలతల్లిదండ్రులు భయభ్రాం తులవుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి కనీసం పండుగ రోజులలో కూడా బ్లీచింగ్ కొట్టించలేని పరిస్థితిలో పంచాయితీ ఉంది అంటే పంచాయతీకి వచ్చేనిధులుఏమవుతున్నాయి?పంచాయతీ అధికారులు పాలకులు గ్రామ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉన్నది.

### నూజివీడు వైసీపీ ఎమ్మెల్యే టికెట్
### బీసీ వర్గానికి కేటాయించాలి : మాజీ జెడ్పిసి రాంబాబు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ :**త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో నూజివీడు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ వర్గానికి కేటాయించాలని ఆగిరిపల్లి మండల మాజీ జడ్పీసీ సభ్యుడు కాజ రాంబాబు వైసీపీ అధిష్టానాన్ని కోరారు. బుధవారం రాంబాబు విలేకరు సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్, వైయస్సార్ పార్టీలు టికెట్లో పొందుతున్న వారు నియంతులుగా వ్యవహరిస్తున్నారని, ఇతర కులాలను ఓటుబ్యాంకుగా చేస్తున్నార తప్ప, వారి అభివృద్ధికి ఎటువంటి కృషి చేస్తున్న దాఖలా లేవనిఅన్నారు. సామాజిక సాధికార యాత్రలు నిర్వహిస్తున్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈసారి నూజివీడు నియోజకవర్గంలో అత్యధిక జనాభాగా కలిగిఉన్న బీసీలకు శాసనసభ్యుని అభ్యర్థిగా కేటాయించి, బీసీలకు సముచిత స్థానం కల్పించాలని రాంబాబు కోరారు.

### నిత్యా అన్నదాన ట్రస్టుకు రూ.1లక్ష 50 వేల విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ శ్రీ ఓకుళ్ళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు తిరువూరు వాస్తవ్యులు పొట్లూరి లక్ష్మణ రావు రూ1లక్ష 50వేలు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందించారు.ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు దాతకు విరాళ పత్రము స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

### ప్రభుత్వం ఆదేశించినా వెనక్కి తగ్గని అంగన్వాడీలు



**భీమడోలు, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు ఐసిడిఎస్. పిఓ.లు జారీ చేసిన షో కాజ్ రిజిస్టర్ నోటీసులకు అంగన్వాడీలు తగు వివరణలతో పిఓలకు బుధవారం పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. భీమడోలు కేంద్రంగా అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 37వ రోజు చేరింది. అనంతరం అంగన్వాడీలో తమకు జారీ చేసిన రిజిస్టర్ షో కాజ్ నోటీసులకు తగు రీతిలో వివరణలు ఇస్తూ రాసిన వినతి పత్రాలతో భీమడోలు పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఈ క్రమంలో భీమడోలు సాయిబాబా గుడి వద్ద గల దీక్షా.శిబిరం నుంచి. ప్రారంభమైన ర్యాలీ భీమడోలు తహసిల్దార్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల ,అర్జా వారి గూడెం మీదుగా భీమడోలు జంక్షన్ కు చేరుకుంది అక్కడ అంగన్వాడీలు మానవహారంగా ఏర్పడ్డారు ఆ తరువాత భీమడోలు మండల పరిషత్ అధికారి కార్యాలయం ఆవరణలో గల ఐ సి డి ఎస్ పి ఓ కార్యాలయానికి చేరుకున్నారు . బాధ్యులకు వినతి పత్రాన్ని సమర్పించారు .కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజుతో పాటు సిఐటియు నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు నారాపల్లి రమణ రావు పాల్గొన్నారు.

## మూడు రోజులు పర్యటించనున్న రాజ్యసభ సభ్యులు వివేక్ ఠాకూర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**విద్యా శాఖ సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, మహిళలు, పిల్లలు, యువకులు,క్రీడలు ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు వివేక్ ఠాకూర్ మూడు రోజుల పాటు ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 18నుంచి 20వరకు "వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ నెల 18న గురువారం ఉదయం 10.30 ఉదయం నుండి ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో, మధ్యాహ్నం నుంచి ఉంగుటూరు మండలం ఉంగుటూరులో "వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" కార్యక్రమంలో పాల్గొంటారు.19వ తేదీ శుక్రవారంఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 వరకు ఏలూరు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్,వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.ఈ నెల 19వ తేదీ 2.00 గంటల నుండి లింగపాలెం మండలం బోగోలు గ్రామంలో నిర్వహించే "వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" కార్యక్రమం లో పాల్గొంటారు. ఈ నెల 20వ తేదీ శనివారం ఉదయం పది 10.00 గంటలకు నూజివీడు మండలం యనమదల గ్రామంలో నిర్వహించే వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" కార్యక్రమంలో పాల్గొంటారు.

## పోటీలతో జాతీయ అంతర్జాతీయ కీర్తి

**సబ్ కలెక్టర్ అచ్యుత అంబరీష్**





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పోటీలలో పాల్గొనడం వల్ల జాతీయ, అంతర్జాతీయ కీర్తిని పొందవచ్చునని సబ్ కలెక్టర్ అచ్యుత అంబరీష్ అన్నారు. బుధవారం గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రుస్తుం బాధలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి చెడుగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ కన్వీనర్‌గా నాలుగు రోజులు పాటు ఈ పోటీలు జరగనున్నాయి. మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పర్యవేక్షణలో నిర్వహిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గత 30 ఏళుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులను సమీకరించి పోటీలు నిర్వహించటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇటువంటి పోటీలలో పాల్గొని జాతీయ అంతర్జాతీయ కీర్తిని పొందిన ఎంతో మంది క్రీడాకారులు మనదేశంలో ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు ఆందోళన ఉధృతం చేస్తాం..





**కైకలూరు,మేజర్‌న్యూస్:** గత 37 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ నాయకులు కే.శ్రీనివాసరావు హెచ్చరించారు.బుధవారం కైకలూరు నియోజకవర్గ నాలుగు మండలాల్లోని అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలులు కైకలూరులోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.షోకాజ్ నోటీస్‌లు అందించిన సందర్భంగా కైకలూరు ప్రాజెక్ట్‌ను ముట్టడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, కనీస వేతనంరూ. 26 వేలకు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్ట్ లీడర్లు మీనా,సుజాత,చెల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతిని పురస్కరించుకొని ఉమామహేశ్వరలో ఆటల పోటీలు

**విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేసిన సిఐ రమేష్**



**పెంటపాడు, మేజర్‌న్యూస్:** ఉమామహేశ్వర గ్రామంలో సంక్రాంతి సంబరాలు కార్యక్రమాల్లో భాగంగా గత రెండురోజుల నుంచి జరుగుతున్న వివిధ రకాల ఆటల పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ .ఈ కార్యక్రమంలో విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న తాడేపల్లిగూడెం రూరల్ సిఐ రమేష్, పెంటపాడు ఎస్సై హరికృష్ణ పాల్గొనడం జరిగింది వారి చేతుల మీదగా ఈ పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ముగ్గులు పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి ఎలక్ట్రికల్ మిక్సర్ రెండో బహుమతి ఐదు లీటర్ల కుక్కర్ మూడో బహుమతి అందించడం జరిగింది ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలు అందరికీ కూడా బహుమతులు ఇవ్వడం జరిగింది. రాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోడూరి మంగరాజు కొండ్రెడ్డి హైమావతి మద్దుకూరి రామకృష్ణనల మాటి సూర్య ప్రకాష్‌రావు నల్లమాటి నారాయణ మద్దుకూరి అప్పారావు ఎం.సత్యనారాయణ ఎం.వెంకట సుబ్బారావు ఈ కార్యక్రమానికి యాంకరింగ్ చేసిన రిషిత. వైష్ణవి ఈ పోటీల్లో పాల్గొన్న వారిని గ్రామ ప్రజలను ఉత్సాహపరిచే కార్యక్రమం విజయవంతంగా జరిపించారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు 350 మందిని పంపేందుకు ఏర్పాట్లు

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** విజయవాడలో ఈనెల 19వ తేదీన నిర్వహి నిర్వహించనున్న సామాజిక న్యాయం మహాశిల్పం ఆవిష్కరణ, దానికి అనుబంధంగా నిర్వహించే సామాజిక సమతా సంకల్ప సభ కు అవసరమైన జన సమీకరణ బాధ్యతను ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఎంపీడీవోకు అప్పగించారు. భీమడోలు మండలం నుంచి సభలో పాల్గొనేందుకు ఆసక్తిగల వారిని తరలించే నిమిత్తం ఏడు బస్సులు కేటాయించారు. 350 మందిని తరలించటం లక్ష్యంగా నిర్వహించారు.ఈ మేరకు ఎంపీడీవో భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ సచివాలయాల వారీగా సభకు తరలి వెళ్లే వారిని పేర్లను నమోదు చేసే కార్యక్రమాన్ని సచివాలయాలకు అప్పగించారు.. సమీకరణలో భాగంగా సభలో పాల్గొనేందుకు ముందుకు వచ్చిన వారిని సచివాలయాల వద్ద బస్సు ఎక్కించే బాధ్యత, వారికి అల్పాహారం అందించే ఏర్పాట్లను గ్రామపంచాయతీ కార్యదర్శులు చేపడతారని తెలిపారు ఇదేవిధంగా దీనికి అవసరమైన బడ్జెట్ గ్రామ సచివాలయాల వారీగా విడుదల అవుతాయని ఎంపీడీవో తెలిపారు. జన సమీకరణ తర్వాత బయలుదేరిన బస్సులు విజయవాడ చేరుకుంటాయని, అక్కడ భోజనం ఇతర ఏర్పాట్లు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. తిరిగి కార్యక్రమం పూర్తి అయిన తర్వాత తమకు అప్పగించిన బస్సులలో వచ్చిన వారిని తిరిగి స్వస్థలాలకు ఇబ్బందులు లేకుండా చేర్చవలసి ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. మండల స్థాయిలో కార్యక్రమ పర్యవేక్షణ కోసం మండల స్థాయి అధికారిని ప్రత్యేకించినట్లు ఎంపీడీవో తెలియజేశారు.

మండల పరిధిలో కులగణన కార్యక్రమం. ఈనెల 13వ తేదీ నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతుందని ఎంపీడీవో పద్మావతి దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీలతోపాటు బాధ్యులైన ఇతర అధికారులు పాల్గొంటారని ఎంపీడీవో అన్నారు. గతం కన్నా భిన్నంగా ఒక కుటుంబం మొత్తంలో గల సభ్యుల వివరాలు సేకరించే క్రమంలో కనీసంగాఆ కుటుంబానికి చెందిన ఒక సభ్యుడు సేకరించిన వివరాలు సక్రమమే అంటూ ఇకెవైసీ చేస్తే సరిపోతుందని ఎంపీడీవో తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమడోలు మండల స్థాయిలో భీమడోలు హైస్కూల్ వేదికగా వాలీబాల్ పోటీలు నిర్వహించామని ఎంపీడీవో తెలిపారు దీనిలో ఏడు జట్లు పాల్గొన్నాయని ఎంపీడీవో వివరించారు.


# మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆన్టైన్ స్కిల్ సెమీ స్కిల్ స్కిల్ హైలీ స్కిల్ సిబ్బందిని వర్గీకరణ చేసి, వేతనాలను నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వర రావు కు మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ వ్యక్తిగత సమాచారాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అందజేయాలని వినతి పత్రం అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌర అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సమస్యలపై డిసెంబర్ 26 నుండి జనవరి 10వ తారీకు వరకు జరిగిన సమ్మెలో భాగంగా మంత్రులతో జరిగిన చర్చల్లో మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న అన్ స్కిల్డ్ స్కిల్డ్ హైలీ స్కిల్ సిబ్బందిని వర్గీకరణ చేసి వేతనాలు నిర్ణయించి అమలు జరిపిస్తానని 9 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఆకమిటీకి మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో సిబ్బంది పూర్తి వివరాలతో



కూడిన సమాచారాన్ని కమిటీకి పంపించడం జరుగుతుందన్నారు. ఈ వివరాలను తమ ద్వారా ప్రభుత్వానికి అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు యంవివిసి సత్యనారాయణ, కార్యదర్శి తోట పార్థసారథి, కే అనంతలక్ష్మి,పెద్ద సింగు శ్రీనివాసు, ఎం సుజాత,షేక్ అమీనా,కె శ్రీనివాసు,కే కాశీ బాబు, బాల యేసు,పడవల శ్రీనివాసు పాల్గొన్నారు.

## తోటి ఆటో కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** ఆటో కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఆల్ ఆంధ్ర మ్యాజిక్ ఫ్రెండ్స్ గ్రూప్ ద్వారా విశాఖ జిల్లా అచ్చుతాపురం డ్రైవర్ సభ్యుడు అయినటువంటి బాబ్జి గత ఆదివారం నాడు అకాల మరణం చెందియున్నారు. గ్రూపు తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ. బాబ్జి కుటుంబానికి అందరూ కలిసి ఆర్థిక సహాయం గా గ్రూపు తరఫున అందరి వద్ద నుండి సేకరించిన 60 వేల 11రూపాయలను.

గ్రూపు అడ్మిన్స్ అయినటువంటి కొయ్యలగూడెం సత్యనారాయణ ముమ్మిడివరం త్రిమూర్తులు అన్నవరం కొండబాబు నర్సీపట్నం అశోక్ అనకాపల్లి ప్రసాద్ అచ్యుతాపురం శీను అచ్చుతాపురం స్టాండ్ ప్రెసిడెంట్ వర బాబు, స్టాండ్ సభ్యులుపాత గాజువాక ప్రసాద్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సేకరించిన ఆర్థిక సహాయాన్ని మొత్తం. బాబ్జి కుటుంబానికి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## 22న ఓటరు తుది జాబితా విడుదల



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి తీసుకురావడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కలెక్టర్ వారి ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 16,24,413 మంది ఓటర్లుగా నమోదైవున్నారన్నారు. ముసాయిదా ఓటరు జాబితాపై జనవరి 16వ తేదీ వరకు వచ్చిన క్లైయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో ఇప్పటి వరకు 3,16,259 ధరఖాస్తులు స్వీకరించగా 2,96,833 ధరఖాస్తులు పరిష్కరించడం జరిగిందన్నారు. ఇంకా ఫారం-6 కింద 910, ఫారం-7 కింద 1303, ఫారం-8 కింద 1912 మొత్తం కలిసి 4,125 ధరఖాస్తులు పరిష్కరించవలసియుందన్నారు. ఓటరు తుది జాబితాను ఈనెల 22వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. ఖచ్చితమైన, దోషరహిత ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్ని రాజకీయ పక్షాల ప్రతినిధుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.

జిల్లాలో స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో ఎప్పటికప్పుడు తమతో సమావేశాలు నిర్వహిస్తూ వివరాలు తెలియజేస్తూ, తమ సందేహాలను నివృత్తి చేస్తున్న జిల్లా కలెక్టర్ వారికి వారి యంత్రాంగానికి సమావేశంలో పాల్గొన్న రాజకీయ పక్షాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సిర్రా భరత్(బిఎస్పీ), నెరుసు నెలరాజు(బిజేపి), పి. ఆదిశేషు(సిపిఎం), ఆర్. రామ్మోహన్ రావు(కాంగ్రేస్), పాలి ప్రసాద్(టిడిపి), కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి), కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
గురువారం
18 జనవరి 2024



# ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎన్ సూర్య చంద్ర రావు ఆదేశాలపై పేకాట శిబిరం పై దాడి చేశారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ ప్రసాద్ కుమార్ కి రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి ఏలూరు లోని తంగెళ్ళముడి లో పేకాట శిబిరాము పై దాడులు నిర్వహించి 5 గురు వ్యక్తులను అదుపులోనికితీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.20, 900 రూ.లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని వారిపై చర్యలు తీసుకోవాలని ఏలూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లుగా ఇన్స్పెక్టర్ ప్రసాద్ కుమార్ తెలిపారు.

## భీమడోలులో శ్రీకృష్ణదేవరాయలు జయంతిని నిర్వహిస్తున్న ప్రముఖులు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణదేవ రాయలు 553 జయంతి కార్యక్రమాన్ని భీమడోలులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు భీమడోలు సంత మార్కెట్లో గల శ్రీకృష్ణదేవ రాయల విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు. ఇదే క్రమంలో పూల మొక్కలను నాటారు. పలువురు వక్తలు శ్రీకృష్ణదేవరాయలు చరిత్ర,, ఆయన హయాంలో దేశానికి జరిగిన ప్రయోజనాలు ఇతర అంశాల గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో పసుపులేటి సత్యనారాయణ, యర్రం శెట్టి ఏడుకొండలు, ఈతకోట బాబి పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మద్దతుగా సంతకాల సేకరణ

### రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇస్తామన్న అఖిలపక్ష నేతలు




**ఏలూరు, మేజర్‌న్యూస్:** అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఏలూరులో అఖిలపక్ష పార్టీలుసంతకాల సేకరణ ప్రారంభించాయి. బుధవారం ఉదయం ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్దరాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతుగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు ప్రజల నుండి సంతకాలసేకరణనిర్వహించడంజరిగింది. ఈ సందర్భం గా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్, సిపిఎం ఏలూరు కార్యదర్శి పి కిషోర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బద్ధ వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, జనసేన నగర అధ్యక్షులు కాశీ నరేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసీపీ అంగన్వాడీలకుతెలంగాణకంటేఒక వెయ్యి అదనంగా జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయమని ఐదు సంవత్సరాల నుండి అంగన్వాడీలు అడుగుతున్న, వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే గత్యంతరం లేక అంగన్వాడీ కార్యకర్తలు నేడు రాష్ట్రంలో సమ్మె చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీ అమలు చేయకపోగా అంగన్వాడీల సమ్మెను నిర్వీర్యం చేసి ఎస్మా చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. అంగన్వాడీ కార్యకర్తలను భయపెట్టాలని ప్రభుత్వం చూసిందని ,దేనికి భయపడిన అంగన్వాడీలు మొక్కవోని దీక్షతో 37 రోజులుగా సమ్మె చేస్తున్నారని వారు పట్టుదలను ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు అభినందించాయి. అంగన్వాడీ కార్యకర్తలు ప్రధానంగా ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే ఒక వెయ్యి అదనంగా జీతం పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని కోరుతున్నారని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని పరిష్కారం చేయకుండా కేవలం అంగన్వాడీల వారి పదవి వయసు పరిమితి రెండు సంవత్సరాలు పొడిగించి అన్ని సమస్యలు పరిష్కరించాము అని దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. బయట పెరిగిన నిత్యవసర సరుకుల ధరలతో పోలిస్తే అంగన్వాడీ కార్యకర్తలకు కనీసం 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఇప్పటికైనా అంగన్వాడీలకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే అఖిలపక్ష పార్టీలన్నీ అంగన్వాడీ సమ్మెకు మద్దతుగా రాష్ట్ర బంద్ కు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్‌కమిషన్ సెక్రెటరీబండివెంకటేశ్వర్రావు,ఏఐటియుసి నాయకులు కే కృష్ణమాచార్యులు, సిపిఐ ఏలూరు నగర కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, నువ్వు మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి పి ఆదిశేషు, సిపిఎం నాయకులు ఎస్ సత్యనారాయణ, జి కోటేశ్వరరావు, ఎం ఇస్సాక్, సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్,జిల్లా కౌన్సిల్‌సభ్యులుబళ్ళకనక దుర్గా రావు,తెర్లాపు శ్రీను, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి, మావూరి విజయ, బేతా శంకర్,శాయన బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపతిరాజు,రాజేష్‌జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 19న రాఘవాపురంలో జరిగే 'దేశం' బీసీ సదస్సు జయప్రదం చేయాలి



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** చింతలపూడి మండలంలో బుధవారం చింతలపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోబీసీ నాయకులు హాజరై, రాఘవాపురంగ్రామంలో,బీసీగర్జన సదస్సు ఏర్పాటుగురించి చర్చించారు. ఈనెల19నరాఘవపురంలోజరిగేబీసీ గర్జనకు,నాయకులు కార్యకర్తలుఅందరూ ఐక్యతగాఉండి,సభను పెద్దసంఖ్యలో వచ్చి ,విజయ వంతం చేయాలని చింతలపూడి మాజీ కన్వీనర్‌జగ్గవరపు. ముత్తారెడ్డికోరారు.

ఈకార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గం యువ నాయకులు బొమ్మజి అనిల్ ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. మాటూరి. వెంకటరామయ్య, బీసీమండలఅధ్యక్షులు. మిద్దె. సత్యనారాయణ,మండలబీసీ కార్యదర్శి. కొప్పెర్ల. నాగరాజు, సత్యనారాయణ,పట్టణ పార్టీ అధ్యక్షులు పక్కాలా. వెంకటేశ్వరరావు, తాటి. అప్పారావు, సాంబ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీస్‌లకు వివరణ అందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు

### ర్యాలీ నిర్వహించిన 300 మంది



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** కొయ్యలగూడెం మండల కేంద్రంలో అంగన్వాడీ నిరసనలు 37వ రోజుకు చేరుకున్నాయి. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శుక్ల బోయిన రాంబాబు, పి.భారతి, పోలవరం ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ప్రభుత్వం నుంచి అందిన షోకాజ్ నోటీసులుకు సమాధానం ఇవ్వడానికి కొయ్యలగూడెం బస్టాండ్ నుంచి ఐసిడిఎస్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి సిడిపిఓ పి.ఓ స్వర్ణ కుమారికి షోకాజ్ నోటీసులుకు వివరణ ఇచ్చారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా వివరణ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలవరం మండలం నుండి, కొయ్యలగూడెం మండలంనుండి, అంగన్వాడిలు సుమారుగా 300 మంది తరలి వచ్చారు.పిభారతి మాట్లాడుతూ, ప్రభుత్వ మొండి వైఖరి వ్యతిరేకంగా ఎన్ని రోజులు ఐనా పోరాడతామని అని,37 రోజులుగా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా పోరాడుతున్నము, అయిన ప్రభుత్వం నుండి ఎలాంటి సమాధానం లేదు.పైగా షోకాజ్ నోటీస్‌లు అంటూ, బెదిరింపు నోటీస్‌లు ఇలా మమ్మల్ని వేధిస్తున్నారు. అంటూ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.మీకు ప్రతి సరి సమాధానం చెబుతున్నాం. మాకు మాత్రం ఎలాంటి సమాధానం ప్రభుత్వం నుంచి రావడం లేదు అని అన్నారు .సమాధానం చెప్పేవరకు పోరాటం ఆపము. అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ,ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శిలు శివ రత్న కుమరి, పి.ఎల్, ఎస్ కుమారి, పి పద్మజ, జెనాగవేని, కే మాధవి, సి.హెచ్ సునితర యల్, బొబ్బిలి చిట్టి, కే జ్యోతి, కే.మాధవి, పి.పద్మ, ,పోలవరం నుండి సరస్వతి, పద్మావతి, వేణి, సీత, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## 21న ఏలూరు జిల్లా వైయస్సార్‌సిపి విస్తృత సమావేశం



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 21వ తేది ఉదయం 10.00 గంటలకు స్థానిక క్రాంతి కల్యాణమండపములో ఏలూరు జిల్లా వైయస్సార్సీపి జిల్లా విస్తృత సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షులు ఆళ్ల నాని అధ్యక్షతన జరుగుతుందని పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఉభయ గోదావరి జిల్లాల రిజనల్ కో-ఆర్డినేటర్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి , ఏలూరు పార్లమెంట్ సభ్యులు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్, ఏలూరు జిల్లాలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఏలూరు పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ,నియోజకవర్గ సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు, మేయర్, చైర్ పర్సన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు,జిల్లా అనుబంధ విభాగముల అధ్యక్షులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, డైరెక్టర్లు, జిల్లాలోని వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు డైరెక్టర్లు, జడ్పీటీసి లు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగ అధ్యక్షులు, జిల్లా గ్రామ సచివాలయముల కో-ఆర్డినేటర్లు, మండల గ్రామ సచివాలయముల కన్వీనర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ప్రసాద్ రావు పేర్కొన్నారు.

## 19న విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలి రావాలి



**లింగపాలెం, మేజర్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు దళిత వాడల్లోనే ఉండడం కాదని, రాష్ట్ర నడిబొడ్డున అందరిలో ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రికమని, జాతీయ సీనియర్ దళిత నేత, అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు.లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం దళిత వాడలో అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమానికి సంబంధించి చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ సీఎం జగన్ సుమారు 400 కోట్ల రూపాయలు వెచ్చించి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నెలకొల్పడం ఈ నెల 19న స్వీయ హస్తలతో విజయవాడలో ప్రారంభించడం చారిత్రాత్మక విషయమని అన్నారు.

విగ్రహంతో పాటు మ్యూజియం, లైబ్రరీ తదితర ఏర్పాట్లు కల్పించడం ద్వారా భావితరాలకు మార్గదర్శకంగా ఆదర్శంగా ఉంటుందని సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన్ని, అభినందిస్తూ స్వాగతిస్తున్నామని అన్నారు,

ఈనెల 19న విజయవాడలో జరిగే 206 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణకు నియోజకవర్గంలోని అంబేద్కర్ అభిమానులు, అంబేద్కర్ వాదులు డప్పు కళాకారులు, చర్మకారులు ఆ మహోత్సవ కార్యక్రమములో పాల్గొనాలని హరికృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో దువ్వూరి తిరుపతిరావు, కొంకుముడుసు మధుబాబు ,నంది పాము నవీన్ బాబు, పొలిమేర రాజేష్, గా మధుసూదన్ రావు, పొలిమేర సునీల్, చింతాటి వెంకన్న ఉప్పులూరి జోజి బాబు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి సెలవులు మరో 3రోజులు పొడిగింపు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సెలవులను మరో 3 రోజులు పొడిగించారు. ఈ నెల 22న పాఠశాలలు తిరిగి తెరచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ ప్రకటించారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు తప్పనిసరిగా విద్యాసంస్థలు అమలు చేయాలని ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

### కొత్త భవనం ప్రారంభించినా నిరుపియోగమే



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** లక్షలు వెచ్చించిన లక్ష్యం మరిచారు.. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ అధికారులు ప్రజాప్రతినిధులు పనితీరుతో అభాసుపాలై నిరుపయోగంగా మారింది. పౌర సేవలను ప్రజలకు అందించాలని ఉద్దేశం అధికారులు ప్రజాప్రతినిధుల కులేనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని ఉద్దేశంతో ప్రభుత్వం నిరంతరం కష్టపడుతుం టే అనుకున్న లక్ష్యం నెరవేర్చలేకపోవడంలో ప్రజా ప్రతినిధులు అధికారులు విఫలమవుతున్నారు. మండలం లోని కాపవరం గ్రామ సమీపంలో రూ. 40 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారు లేక సచివాలయం ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారు.

పనులు చకచకా పూర్తయిన ఆర్భాటంగా ప్రారంభించిన అలంకారప్రాయంగా ఉండే తప్ప ప్రజలకు సేవలు అందించడంలో అమలకు నోచుకోలేక పోతుంది . భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో హంగు ఆర్భాటాలతో నిర్మించిన ఉపయోగం లేక నిరుపయోగంగా ఉంది.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో సచివాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కాలక్షేపం చేస్తుంటే మరికొన్ని అద్దె భవనాలకు అద్దె చెల్లించలేక తాళాలు వేసుకునే పరిస్థితులు కూడా నెలకొంటున్నాయి.

గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనాన్ని ఉపయోగించుకోవడంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని పలువురు విమర్శలను గుర్తిస్తున్నారు. దీనిని బట్టి అధికారులు ప్రజాప్రతితులు పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అంటూ పలువురు గుసగుసలాడుతున్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నెరవేరుతుందని సచివాలయాలు దేవాలయాలని సభల్లో ఊదరగొడుతున్నారే తప్ప ప్రభుత్వ ఆశయాలను గాంధీజీకలలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఈ సచివాలయం ద్వారా సేవలు అందిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయం ద్వారా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎన్నికలలో టిడిపి - జనసేన కూటమి ఘనవిజయం





### ఎంపీ రఘురామ కృష్ణంరాజు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ఘన విజయం సాధించడం తధ్యమని నరసాపురం పార్లమెంట్ సభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు చెప్పారు. బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల మల్లికార్జున రావు గూడెంలో ఆయనకు స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం నానాటికి తగ్గుతుందన్నారు. మరణించే కుక్కనుండి పేలు ఏ విధంగా దూరంగా జరిగిపోతాయి అదే రీతిగా కాంగ్రెస్ పార్టీ నుండి శాసనసభ్యులు ముఖ్య నాయకులు పార్టీ మారుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికలలో నరసాపురం పార్లమెంటు నుండి ఎంపీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన లో విజయం తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు, డిసిసిబి మాజీ సభ్యులు దాసరి అప్పన్న, పెంటపాడు మండల పార్టీ అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గంధం సతీష్, రూరల్ మండల అధ్యక్షులు పరిమి రవికుమార్ తదితరులు ఉన్నారు

**భారీ ర్యాలీతో బొలిశెట్టి కార్యాలయానికి ఆర్‌ఆర్‌ఆర్**

జన సైనికులు పెద్ద ఎత్తున కార్లు బైకులతో సుమారు కిలోమీటర్ పడుకున్న ర్యాలీ చేస్తూ జనసేనకార్యాలయానికి చేరుకున్నారు. శ్రీనివాస వీర మహిళలు గులాబీలు చల్లుతూహారతిపలికారు. వందలాదిమందిగా జనసైనికులు జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకుని రఘురామకృష్ణ రాజుకి అభినందనలు తెలియజేశారు.పలువురునాయకులు కోడి పుంజులను తీసుకొని వచ్చి బొలిశెట్టికి రఘురాంకిఇచ్చి అభినందనలు తెలియజేశారు. పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, రూరల్ మండలం అధ్యక్షులు పుల్ల బాబి, నియోజకవర్గ ప్రతినిధి సజ్జా సుబ్రహ్మణ్యం, పైబోయిన రఘు,వైబోయినవెంకటరామయ్య అడబాల నారాయణమూర్తి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతిలో 3 రోజులు జరిగే సదస్సులో పాల్గొనున్న సర్పంచ్, అధికారులు








**భీమడోలు,మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతిలో ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే హెల్దీ గ్రామపంచాయతీ జాతీయ సదస్సుకు రాష్ట్రం తరపున దీనిలో భాగంగా జిల్లా నుంచి పాల్గొనే జట్టు సభ్యులుగా భీమడోలు గ్రామ సర్పంచ్ సునీత మాన్సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ టాగూర్, భీమడోలు పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి ఎంపికయ్యారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి గరిష్టంగా ఒక్కొక్క జిల్లా నుంచి 15 మంది వరకు అధికారులు ,ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది దీనిలో భాగంగా జిల్లా నుంచి13 మంది ఎంపికయ్యారు. వీరిలో జిల్లా పంచాయతీ అధికారి ,డివిజనల్ పంచాయతీ అధికారి, జడ్పిటిసి, ఎంపీడీవో ఒకరు, ఎంపీపీ ,ఎంపీటీసీ, ఇద్దరు సర్పంచ్లు ,ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి ,ఒక పంచాయతీ విస్తరణ అధికారి ,ఆరోగ్య శాఖ నుంచి ఒకరు ,స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ నుంచి ఒకరు ఉన్నారు.అత్యధికంగా భీమడోలు నుంచి దీనిలో పాల్గొనేందుకు ముగ్గురికి అవకాశం లభించింది. పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించిన లక్ష్యాలను పూర్తి చేసినందుకు గాను వీరి ఎంపిక జరిగిందని పంచాయతీరాజ్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు మీరు తిరుమల తిరుపతిలో మూడు రోజులపాటు జరిగే సదస్సులో పాల్గొంటున్నారని అధికారులు తెలిపారు.

## 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం సీఎం జగన్ చిత్తశుద్ధికి నిదర్శనం



### - ఏఎంసీ చైర్మన్ సంపత్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** విజయవాడ నడిబొడ్డున రాష్ట్ర ప్రభుత్వం తరపున 400 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి అంబేద్కర్ స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని తాడేపల్లిగూడెంఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ అన్నారు.స్థానికవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్ మనవాడు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున సీఎం జగన్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఈనెల 19వ తేదీన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. దీనికి ప్రతి సచివాలయం నుంచి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఏడుగురు ప్రతినిధులను ఎంపిక చేసి పంపించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సారధ్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు భారీ ఎత్తున తరలి వెళుతున్నట్లు సంపత్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ చారిత్రాత్మకమైన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సంపత్ కోరారు. ఇంకా ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, తాడేపల్లిగూడెం మండలం పార్టీ ప్రెసిడెంట్, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జడ్డు హరిబాబు, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, తాడేపల్లిగూడెం సొసైటీ చైర్మన్ గుమ్మళ్ళ తాతారావు, ఉమామహేశ్వరం సర్పంచ్ మద్దుకూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 11మంది తలసేమియా చిన్నారులకు రక్త మార్పిడి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తలసేమియా భవనంలో 11 మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తల సేమియా, సికిల్ సెల్ అనీమియా వంటి దీర్ఘకాలిక రోగుల రక్తమార్పిడికి రక్తదాతల సహాయం ఎంతో అవసరమని అన్నారు. ఈరోజు తల సేమియా చిన్నారులతో పాటు వారి సహాయకులకు 35 మందికి ఉచిత భోజనంఏర్పాటుచేసిన శ్రీ విద్యాలయం హెడ్మాస్టర్ ఈదుపుగంటి విష్ణుకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్‌ఎస్‌ఆర్‌కె వరప్రసాదరావు, రెడ్ క్రాస్ గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, మానవత సభ్యులు రత్నాకర్ రావు పాల్గొన్నారు.